

ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా విజయపార్వతి

పార్వతీపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురం మన్యం ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా సీతంపేట డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపార్వతి నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు డీఎంహెచ్‌వోగా పనిచేసిన బి.జగన్నాథ రావు పదవీ విరమణ చేశారు. దీంతో ఆయన స్థానంలో విజయ పార్వతిని నియమించి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. కాగా బుధవారం ఆమె ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా విధుల్లో చేరనున్నట్లు జిల్లా అధికార వర్గాలు తెలిపాయి.




6లో

ప్రజల మేనిఫెస్టో


- కూటమి మేనిఫెస్టోకు అపూర్వ మద్దతు
- జీవితాలు మరుతాయని అంటున్న జిల్లా ప్రజలు

కూటమి ఉమ్మడి మేనిఫెస్టో అన్ని వర్గాలనూ అమితంగా ఆకట్టుకుంటోంది. యువతకు ఉపాధి.. ప్రతి రైతుకూ సాయం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు.. మెగా డీఎస్సీ, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు.. సామాజిక పింఛన్ల పెంపు.. వలంటీర్ల గౌరవ వేతనం పెంపు.. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ.. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ తదితర హామీలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. ప్రజలంతా కూటమికే తమ మద్దతు అని చాటుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సిద్ధార్థ్‌నాథ్‌సింగ్ తదితరులు కలిసి ఉండవల్లిలో మంగళవారం మేనిఫెస్టోను విడుదల చేశారు. అందులో పేర్కొన్న ప్రతి హామీకి జిల్లా ప్రజలు కితాబు ఇస్తున్నారు. ఈ మేనిఫెస్టోతో అనేక కుటుంబాలు బాగుపడతాయని.. పేదలకు మెరుగైన జీవనం లభిస్తుందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొంటున్నారు.





కార్మికుల సంక్షేమం ఒట్టిమాటే!



మూతపడిన జీగిరాం జూట్ మిల్లు

(జియ్యమ్మవలస/సాలూరు రూరల్, ఏప్రిల్30)

- పాదయాత్ర సమయంలో ఎన్నో హామీలిచ్చిన జగన్
- అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించిన వైనం
- శ్రామికులు, చేతివృత్తుల వారికి మొండిచేయి
- పరిశ్రమలు రాకపోగా ఉన్నవాటి నిర్వహణకు చొరవ చూపని సర్కారు
- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలకు మంగళం
- ఇసుక కొత్త విధానంతో భవన నిర్మాణ రంగం కుదేలు
- ఉపాధి దూరమై.. వలస బాట పట్టిన కుటుంబాలెన్నో..
- సమస్యలపై పోరాడిన వారిపై ఉక్కుపాదం
- వైసీపీ ఐదేళ్ల పాలనపై కార్మికుల పెదవి విరుపు
- మేడే సందర్భంగా ప్రత్యేక కథనం

గత ఎన్నికల ముందు పాదయాత్ర సమయంలో జగన్ ఎన్నో హామీలిచ్చారు. అధికారంలోకి రాగానే అన్ని వర్గాల వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.. ప్రజలతో పాటు కార్మికులు, శ్రామికులు, చేతి వృత్తుల వారిని ఆదుకుంటామన్నారు. ఆర్థికంగా భరోసా కల్పిస్తామన్నారు. 'సమాన పనికి సమాన వేతనం అందజేస్తాం. ఉద్యోగ భద్రత కల్పిస్తాం. వేలాది మందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం.' అంటూ హామీలిచ్చారు. కానీ సీఎం అయ్యాక.. తన అసలు రూపం చూపించారు. ఆ హామీలేవీ సక్రమంగా నెరవేర్చలేదు. ప్రధానంగా కార్మికులు, చేతివృత్తుల వారి సంక్షేమాన్ని గాలికొదిలేశారు. గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు మంగళం పాడేశారు. ఉమ్మడి జిల్లాలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయకపోగా.. అప్పటికే ఉన్నవాటిని నడిపించే ప్రయత్నం చేయలేదు. అధిక పన్నులతో వాటిపై భారం వేశారు. మరోవైపు ఇసుక కొత్త విధానంతో కార్మిక రంగాన్ని రోడ్డున పడేశారు. కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించారు. ఆపద సమయంలో కార్మికులకు చేయూత అందించలేదు. పారిశుధ్య కార్మికులను సైతం పట్టించుకున్న దాఖలాలు లేవు. హామీల అమలు, సమస్యల పరిష్కారం కోసం వారు సమ్మెబాట పట్టగా.. వైసీపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. మొత్తంగా వైసీపీ సర్కారు ఐదేళ్ల పాలనలో కార్మికులకు మొండిచేయి చూపింది. కార్మిక సంక్షేమ మాట నీటిమూటగా మిగిలింది. నేడు మేడే సందర్భంగా జిల్లాలో పరిస్థితిపై ప్రత్యేక కథనం.

ఉమ్మడి జిల్లాలో పరిస్థితి ఇదీ..

ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,34,931 మంది కార్మికులుగా నమోదై ఉన్నారు. వారిలో భవన నిర్మాణ కార్మికులు, శ్రామికులు చేతివృత్తుల వారు ఉన్నారు. అయితే వారు చేసే వృత్తులను బట్టి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వారికి ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చేవారు. ఎస్సీ, బీసీ వంటి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ లోన్లు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. అంతేకాకుండా కార్మిక సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఎవరైనా కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5.20 లక్షలు అందించేవారు. వైకల్యం సంభవిస్తే దాన్ని తీవ్రతను బట్టి రూ. లక్ష నుంచి రూ. 5లక్షల వరకు బీమా అందజేశారు. సహజ మరణమైతే రూ. 80వేలు ఇచ్చేవారు. మొత్తంగా గత టీడీపీ ప్రభుత్వం అసంఘటిత కార్మిక కుటుంబాలకు అండగా ఉండేది. కష్టకాలంలో ఆదుకునేది. చేతివృత్తుల వారికి సైతం భరోసా కల్పించేది. అయితే వైసీపీ పాలనా పగ్గాలు చేపట్టిన పరిస్థితి మారింది. తమది పేదల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే సీఎం జగన్.. కార్మికులు, శ్రామికులను పట్టించుకోలేదు. వారి సమస్యలపైనా దృష్టి సారించలేదు.

భవన నిర్మాణ రంగం ఇలా..

వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత భవన నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైపోయింది. ఇసుక లభించక భవన నిర్మాణ కార్మికులు, దాని అనుబంధ వ్యవస్థ శ్రామికులు ఉపాధికి దూరమయ్యారు. దీంతో వారు కుటుంబాలతో పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా అనేక పథకాలకు కూడా వారు నోచుకోలేదు. మరోవైపు ఎంతోమంది పనుల కోసం పొట్టచేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లిపోయారు. ఇదిలా ఉండగా వైసీపీ సర్కారు కార్మికుల సంక్షమ బోర్డును పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నాలు చేసింది. దీనిపై కార్మికులు, పలు సంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చింది. కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి సుమారు రూ.400 కోట్లు కార్మికుల కోసమే ఖర్చు చేసినట్లుగా వైసీపీ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నప్పటికీ.. ఒక్కరూపాయి కూడా తమ సంక్షేమానికి కేటాయించలేదని మరోవైపు కార్మికులు వాపోతున్నారు. ఇది చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా తమను ఈ సర్కారు ఆదుకోలేదని, దీంతో నానా అవస్థలు పడ్డామని వారు చెబుతు న్నారు. భవన నిర్మాణ కార్మికులకు కనీసం ప్రమాద బీమా చేయించడంలోనూ ఈ ప్రభుత్వం శ్రద్ధ చూపలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే తమ హక్కులు, చట్టాల పరిరక్షణకు మూకుమ్మడిగా పోరాటాలు చేయాడానికి వెనుకాడబోమని జిల్లాలో కార్మికులు, సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు.



సాలూరులో లారీలు

దయనీయ పరిస్థితి..

వైసీపీ ప్రభుత్వ పాలనలో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ సర్కారు పూర్తిగా కార్మికులను పట్టించుకోలేదు. వారి సంక్షేమాన్ని గాలికొదిలేసింది. ఇసుక కొత్త విధానంతో వారికి ఉపాధి లేకుండా చూసింది. స్థానికంగా పనుల్లేక ఈ ఐదేళ్లలో ఎంతోమంది కార్మికులు కుటుంబాలతో ఉమ్మడి జిల్లా నుంచి వలసబాట పట్టారు.

-కె.లక్ష్మి, ఐద్వా సహాయ కార్యదర్శి, ఉమ్మడి జిల్లా

ఉద్యమిస్తాం..

కార్మికుల సంక్షేమ బోర్డునే వైసీపీ సర్కారు ఎత్తివేసే ప్రయత్నం చేసింది. కార్మికుల కోసం ఎంతో ఖర్చు పెట్టామని చెబుతున్న ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైంది. మా హక్కుల కోసం తీవ్రంగా ఉద్యమిస్తాం.

-రాయిపల్లి రాము, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, పార్వతీపురం మన్యం

వైసీపీ సర్కారు స్పందించ లేదు..

జీగిరాం జూట్ మిల్లును ఆకస్మికంగా మూసివేయడంతో ప్రత్యక్ష, పరోక్షంగా ఐదు వేల మంది ఉపాధికి దూరమయ్యారు. కార్మికులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. మిల్లు తెరిపించడానికి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం.

-డి. మోహన్, జూట్ కార్మికుడు, జీగిరాం

టీడీపీ ప్రభుత్వంలా చొరవ తీసుకోవాలి..

గత టీడీపీ ప్రభుత్వం మాదిరిగా విద్యుత్ రాయితీలిస్తే మిల్లు తెరవడానికి మేనేజ్‌మెంట్ ముందుకు రావొచ్చు. గతంలో మిల్లు లాకౌట్ అయితే అప్పటి టీడీపీ ప్రభుత్వం చొరవ చూపింది. దీంతో మళ్లీ మిల్లు తెరుచుకుంది. ఇప్పుడా పరిస్థితి లేదు. దీంతో కార్మికులంతా ఉపాధికి దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

-బేత సింహాచలం, కార్మిక నేత, జీగిరాం

పథకాలు అందడం లేదు..

లారీ కార్మికులకు ఏ పథకాలున్నాయో కార్మికశాఖ, ప్రభుత్వం అవగాహన కల్పించడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన, మృతి చెందిన కార్మిక కుటుంబాలకు పథకాలేవీ సక్రమంగా అందడం లేదు.

-యడ్ల రామ, లారీ డ్రైవర్, సాలూరు

నిధులు మళ్లించారు..

భవన నిర్మాణ బోర్డు నుంచి రూ. 2వేల కోట్లను వైసీపీ ప్రభుత్వం ఇతర శాఖలకు మళ్లించింది. దీంతో 20 రకాల భవన నిర్మాణ కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలకు గండిపడింది. అసంఘటిత రంగంలో కార్మికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

-ఎన్‌వై నాయుడు, సీఐటీయూ, జిల్లా కార్యదర్శి, సాలూరు

హామీని నెరవేర్చలే..

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు నెరవేర్చలేదు. హామీని నిలబెట్టుకోకపోవడం దారుణం. సమయానికి జీతాలు కూడా జమ చేయడం లేదు. రక్షణ పరికరాలు, వస్తువులు ఇవ్వడం లేదు. సర్కారు మమ్మల్ని పట్టించుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఉద్యమించాల్సి వస్తోంది

-రాముడు, మున్సిపల్ కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు, సాలూరు

లారీ పరిశ్రమపై పన్నుల భారం..

రాష్ట్రంలో విజయవాడ తరువాత సాలూరు లారీ పరిశ్రమలో రెండో స్థానంలో ఉంది. పట్టణంలో 2,400 పైగా లారీలున్నాయి. ప్రత్యక్ష, పరోక్షంగా 26 వేల మంది వరకు లారీ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పరిస్థితి దయనీయంగా మారింది. వ్యాట్, రోడ్డు టాక్స్,గ్రీన్ ట్యాక్స్,డీజీల్‌పై వ్యాట్,రోడ్ సెస్ ఇలా పలు పన్నులను వైసీపీ ప్రభుత్వం పెంచింది. ఈ భారంతో లారీలను నడపడానికి యాజమానులు ముందుకు రాకపోవడంతో ఆ ప్రభావం కార్మికులపై పడింది. మరోవైపు కార్మికశాఖ నుంచి కార్మికులకు సరైన ప్రోత్సాహం లేదు. లారీ కార్మికులు, వారి పిల్లల విద్యకు కార్మికశాఖ నుంచి సక్రమంగా పథకాలు అందడం లేదని వారు విమర్శిస్తున్నారు. మొత్తంగా సాలూరు లారీ పరిశ్రమపై వైసీపీ శీతకన్ను వేసింది. కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసింది.

ఇంకా రెగ్యులర్ చేయలే..

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చినా.. ఇప్పటికీ నేరవేరలేదు. జీతాలు సైతం ఒకటో తేదీన జమకాకపోవడంతో ఇటీవల 16 రోజుల పాటు వారు సమ్మె చేయాల్సి వచ్చింది. మరోవైపు వారికి సకాలంలో కొబ్బరి నూనె, సబ్బులు తదితర ఇన్సెంటివ్స్ సైతం అందడం లేదు. దీంతో ఆ కార్మికులు సైతం వైసీపీ సర్కారు తీరుపై మండిపడుతున్నారు.

జూట్ మిల్లును పట్టించుకోలే..

సాలూరు నియోజకవర్గంలో ఉన్న ఏకైక పరిశ్రమ జీగిరాం జూట్ మిల్లు. ఈ పరిశ్రమపై 1800 మంది కార్మికులు ప్రత్యక్షంగా, మరో 3వేల మంది పరోక్షంగా ఆధారపడి జీవనం సాగించే వారు. కాగా రెండేళ్ల కిందట ఈ మిల్లును ఆకస్మికంగా యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. దీంతో కార్మికులు వీధిన పడ్డారు. మిల్లు తెరవాలని రోజుల తరబడి ఉద్యమించినా ఫలితం లేకపోయింది. కార్మికశాఖ అధికారులతో చర్చలకు మేనేజ్‌మెంట్ గైర్హాజరైనప్పటికీ వైసీపీ ప్రభుత్వం నుంచి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అప్పట్లో మిల్లు మేనేజ్‌మెంట్‌తో డిప్యూటీ సీఎం రాజన్నదొర ఒకసారి చర్చించి నప్పటికీ ఫలితం లేకపోయింది. మిల్లు తెరుచు కోలేదు. పెద్దసంఖ్యలో కార్మికులకు ఉపాధినిచ్చే పరిశ్రమ మూతపడినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కార్మికులంతా తాపీ పని, వివిధ చోట్ల కూలీ పనులు చేస్తూ కుటుంబాలను పోషించు కుంటున్నారు. విద్యుత్ బిల్లుల్లో రాయితీలతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు ఇస్తే మిల్లు తెరిచే అవకాశం ఉన్నా.. వైసీపీ సర్కారు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. దీనిపై కొద్ది రోజుల పాటు కార్మికులు దీక్ష చేపట్టినా ప్రభుత్వం స్పందించలేదు.

- 'అధికారంలోకి వచ్చిన వెంటనే పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం లచ్చయ్య పేటలో ఉన్న ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారానికి పూర్వవైభవం తెస్తామని.. కార్మికులు, చెరకు రైతులను ఆదుకుంటామని జిల్లాలో పాదయాత్ర చేపట్టిన సమయంలో ప్రతిపక్ష నేతగా జగన్ హామీ ఇచ్చారు. అయితే పాలనా పగ్గాలు చేపట్టి ఐదేళ్లు గడిచినా... ఇంకా ఆ హామీని నెరవేర్చలేదు. రైతులు, కార్మికులను పట్టించుకునే లేదు. పైగా వైసీపీ ప్రభుత్వ పాలనలోనే ఈ కార్మాగారం మూతబడింది.

వడదెబ్బతో వ్యక్తి మృతి



కృష్ణ (ఫైల్)

కొమరాడ,ఏప్రిల్ 30: కొమరాడ మండలం కొట్టు పంచాయతీ పరిధి రాయపురం గ్రామానికి చెందిన బిడ్డిక కృష్ణ (37) వడదెబ్బకు గురై మర ణించినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. వ్యవసాయ పనులతో పాటు వివాహాది శుభకార్యాలకు వంటలు చేసే కృష్ణ రోజూలానే సోమవారం ఉదయం కూడా స్వగ్రామంలోనే కూలి పనికి వెళ్లాడు. రాత్రికి ఇంటికి చేరుకున్న తర్వాత భోజనం చేసి నిద్రకు ఉపక్రమించాడు. అయితే మంగళవారం తెల్లవారు జామున చూడగా.. కృష్ణ విగతజీవిగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎండలో పనిచేయడం వల్లే ఇలా జరిగిందని వారు చెబుతున్నారు. కాగా మృతుడు కృష్ణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

లెక్కలు పక్కాగా ఉండాలి

- పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు గురుకరణ్‌సింగ్



మాట్లాడుతున్న గురుకరణ్‌సింగ్

పార్వతీపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల లెక్కలు పక్కాగా ఉండాలని పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు గురుకరణ్‌సింగ్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఈ సంద ర్భంగా వ్యయ అంశాలపై చర్చించారు. అభ్యర్థులందరికీ వ్యయ రిజిస్టర్లు అందించామని, వాటిల్లో రోజువారీ జరిగే ప్రతి ఖర్చును పొందుపరిచాలని ఆయన సూచించారు. వ్యయ రిజిస్టర్లకు అనుబంధంగా ఎన్నికల వ్యయ విభాగం అధికారులు ప్రతి అభ్యర్థి ఖర్చులను పరిశీలించి షాడో రిజిస్టర్లలో నమోదు చేస్తారని చెప్పారు. ఈ రెండు రిజిస్టర్లలో అంశాలు సరిపోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధిగా నిర్దేశిత నమూనాలో వ్యయ రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. ఇందుకోసం అవగాహన కలిగిన వ్యక్తిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోసం మాత్రమే ప్రారంభించిన ప్రత్యేక బ్యాంకు ఖాతా నుంచి మాత్రమే నిధులు వినియోగించాలని, రూ.పది వేల కంటే ఎక్కువ ఖర్చుకు విధిగా చెక్కు రూపంలో చెల్లించాలని ఆదేశించారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ కూడా ఈ ఖర్చులో జమ అవుతుందన్నారు. సమావేశంలో జేసీ శోభిక, ఇన్‌చార్జి డీఆర్వో కేశవ నాయుడు, వ్యయ విభాగం నోడల్ అధికారి పి.శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వ్యయ రిజిస్టర్ల పరిశీలన తప్పనిసరి

- అసెంబ్లీ వ్యయ పరిశీలకుడు రమాకాంత్ ప్రధాన్



మాట్లాడుతున్న వ్యయ పరిశీలకుడు రమాకాంత్ ప్రధాన్

పార్వతీపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి)/సీతంపేట/సాలూరు: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వ్యయ రిజిస్టర్లను తప్పనిసరిగా పరిశీలన చేయించుకోవాలని అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యయ పరిశీలన బృందాలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 2, 16, 11 తేదీల్లో వ్యయ రిజిస్టర్లు పరిశీలన ఉంటుందన్నారు. ఆ రోజుల్లో తప్పనిసరిగా పరిశీలన చేయించుకోవాలని, వ్యయ రిజిస్టర్‌లో అభ్యర్థి ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్వో శుభం బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

- ఎన్నికల నిర్వహణలో ఫ్లయింగ్ స్క్వాడ్ , వీడియో వ్యూయింగ్ బృందాలు పక్కాగా పరిశీలన చేయాలని శాసనసభ నియోజకవర్గాల వ్యయ పరిశీలకుడు రమాకాంత్ ప్రధాన్ ఆదేశించారు. మంగళవారం ఆయా బృందాలతో సాలూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వ్యయ నమోదుపై సమీక్షించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారంలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలపై దృష్టసారించాలన్నారు. వారి వ్యయాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో సాలూరు నియోజకవర్గ ఆర్వో సి.విష్ణు చరణ్, వ్యయ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన అవసరం: ఆర్వో

సీతంపేట: ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నియోజకవర్గ సెక్టార్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఈవీఎంలను కనెక్టింగ్ చేసి ఓటింగ్‌కు సిద్ధం చేయడంలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమన్నారు. ఈ నేపథ్యంలో శిక్షణలో అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలుంటే ఇప్పుడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. సీతంపేట, పాలకొండ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభా స్థలంపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు

బొబ్బిలి, ఏప్రిల్ 30: విజయనగరం జిల్లా బొబ్బిలిలో సీఎం జగన్ బుధవారం నిర్వహించనున్న ఎన్నికల సభా స్థలాన్ని ఆకస్మికంగా మార్పు చేయడంపై తెలుగుదేశం నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ జిల్లా, రాష్ట్రఎన్నికల అధికారులకు లేఖలు రాశారు. ఈ సభను కళాభారతి ఆడిటోరియం జంక్షన్‌లో నిర్వహించేందుకు నిర్ణయించారని, ఉన్నట్టుండి ఇదే రోడ్డులో బొబ్బిలి కోటకు దగ్గరలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌వీఎస్‌కెకె రంగారావు (బేబీనాయన) నివాసానికి సమీపానికి మార్చడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బేబీనాయనకు, ఆయన అనుచరులకు భద్రతా సమస్య రావొచ్చునని న్యాయవాది గంటి గోపాలకృష్ణశర్మ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు విజయనగరం కలెక్టర్, ఎస్పీలకు లేఖలు రాసినట్లు శర్మ తెలిపారు.

సీఎం సభకు ఏర్పాట్లు

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం 10.42 గంటలకు వైసీపీ అధినేత, సీఎం జగన్మోహనరెడ్డి బొబ్బిలి వస్తున్నారు. ఇందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ దీపికా పాటిల్, ఇతర ముఖ్యపోలీసు అధికారులు మంగళవారం పరిశీలించారు. స్థానిక రాజాకళాశాల మైదానంలో హెలిపాడ్ ఏర్పాటు చేశారు. హెలిపాడ్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా బలిజిపేటరోడ్డులో శ్రీవేణుగోపాల స్వామి కోవెల జంక్షన్ దాటిన తరువాత రోడ్డుపై సీఎం సభ నిర్వహించనున్నారు. తొలుత కళాభారతి ఆడిటోరియం జంక్షన్‌లో నిర్వహించాలనుకున్న సభను ఏ కారణం చేతనో మార్చారు. సీఎం కాన్వాయ్ వచ్చే మార్గంలో షాపులను మూసివేయాలని దుకాణదారులకు అధికారులు స్పష్టంచేశారు.

ఎస్.కోట ఎమ్మెల్యేపై ఫిర్యాదు

శృంగవరపుకోట రూరల్, ఏప్రిల్ 30: విజయనగరం జిల్లా ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై ఎన్నికల ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారి అయిన ఈవోపీఆర్‌డీ లక్ష్మి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఎమ్మెల్యే మండ లంలోని కిల్తంపాలెం పంచాయతీ కాపుసోంపురం-2లోని ఊరచెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు మంగళవారం ఉదయం వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ఉపాధి పనుల వద్దకు వెళ్లవద్దని చెప్పినా వినలేదని, ఘటనపై ఆర్వో తమకు నివేదిక అందించారని, ఆ మేరకు ఫిర్యాదు చేశామని ఎంపీడీవో సాంబశివరావు ధ్రువీకరించారు.

పీపుల్స్ మేనిఫెస్టో

కుల వృత్తులకు న్యాయం చేయాలి



గరుగుబిల్లి: గ్రామీణ ప్రాంతాల్లో కుల వృత్తులపై ఆధారపడే వారికి న్యాయం చేయాలి. గతంలో ఆదరణ పథకంలో వివిధ రకాల సామగ్రిని అందించారు. ప్రభుత్వ సహకారంలో కుటుంబ పోషణ గడిచేది. గత ఐదేళ్లగా ఆదరణను దూరం చేశారు. కుల వృత్తులు చేసుకుందామన్నా అవసరమైన సామగ్రి కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నాం. రజక, నాయీ బ్రాహ్మణులతో పాటు వివిధ వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించే మార్గాలు చూపించాలి. రానున్న ఎన్నికల్లో ఉపాధి అవకాశాలు కల్పించే వారికే మద్దతు ఉంటుంది. నాయకుల ప్రలోభాలకు గురికాకుండా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే వారిని ఎన్నుకోవాలి.

- అలజంగి ఈశ్వరరావు, గరుగుబిల్లి

भारत निर्वाचन आयोग ELECTION COMMISSION OF INDIA

ఆయన చండ 'శేషన్'డు

మీకు తెలుసా?

● కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా వినూత్న సంస్కరణలు

విజయనగరం: టీఎన్ శేషన్. ఈపేరు వింటే 1990 ప్రాంతంలో రాజకీయ పార్టీలు బెంబేలెత్తిపోయేవి. ఆయన దెబ్బకు ఏకసభ్య కమిషన్‌ను త్రిసభ్య కమిషన్‌గా మార్చడం విశేషం. ఆయన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా వినూత్న సంస్కరణలకు తెరతీశారు. అప్పటి వరకు ఎన్నికల కమిషన్ గురించి కేవలం ఎన్నికల నిర్వహణ సమయంలోనే తెలిసేది. శేషన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాజ్యాంగపరమైన హక్కులను వినియోగించుకుని పకడ్బందీగా ఎన్నికలను నిర్వహించారు. రిగ్గింగ్, బూత్ కాప్చరింగ్, దొంగ ఓట్లు వేయడం వంటి సంఘటనలకు ఫుల్‌స్టాప్ పడింది. ఎన్నికల నిర్వహణ, ప్రచారంలో మార్పులు తీసుకువచ్చారు. అప్పటి వరకు పాతరేసిన నిబంధనలను బయటకు తీసి కచ్చితంగా అమలుచేశారు. 1990కు ముందు ప్రచారహోరు, గోడలపై రాతలు, లౌడ్‌స్పీకర్లను నియంత్రించారు. ఎన్నికల నిర్వహణ, ప్రచారానికి, అభ్యర్థుల ఖర్చులలో కచ్చితంగా నిబంధలను పాటించాల్సిందేనని హుకుం జారీచేశారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు పరిమితికి మించి ఖర్చు చేయరాదని, ఎన్నికల వ్యయానికి పక్కాగా జమా ఖర్చులు చెప్పాల్సిందేనని నిబంధన విధించారు. ప్రచారంలో పాల్గొనే వాహనాలు, పత్రికలకు ఇచ్చే ప్రకటనలు, చివరకు కార్యకర్తలకు పెట్టే భోజనాలపై కూడా నిఘా పెరిగింది. దీంతో ఇప్పటికీ శేషనా.. మజాకా అంటూ వ్యాఖ్యానించడం వింటూ ఉంటాం.

మేనిఫెస్టో సూపర్

● కూటమి మేనిఫెస్టోపై వివిధ వర్గాల హర్షం ● అందరికీ ఆమోదయోగ్యమని సంతోషం

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టోపై అన్ని వర్గాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. మహిళలు.. రైతులు... విద్యార్థులు... నిరుద్యోగులు.. ఇలా అందరూ మేనిఫెస్టోను చూసి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను... అభిప్రాయాలను గుర్తించి... మేనిఫెస్టోకు రూపకల్పన చేసినట్టుగా ఉందని ముక్తకంఠంతో చెబుతున్నారు. వివిధ వర్గాల అభిప్రాయాలు వారి మాటల్లోనే...



కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి

భామిని: ఏ ప్రభుత్వమైనా మహిళలకు ప్రాధాన్యమిచ్చి విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తే.. కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి. గత ఐదేళ్లలో డీఎస్సీ నిర్వహించకపోవడంతో బీఈడీ చేసినా నేను వంటింటికే పరిమితమయ్యాను. ఎన్‌డీఏ కూటమి డీఎస్సీ, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం అందిస్తామనడం ఆనందంగా ఉంది.

- కర్రక మాధవి, గృహిణి

మద్యం షాపుల్లో రిజర్వేషన్ హర్షణీయం



గజపతినగరం: ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో కల్లు గీత కార్మికులకు మద్యం షాపుల్లో పది శాతం రిజర్వేషన్ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించడం హర్షణీయం. కల్లు గీత కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఎన్నో వేల కుటుంబాలకు జీవన భృతి అందుతుంది.

- పురం అప్పారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు, కల్లు గీత కార్మిక సంఘం



మేనిఫెస్టో అద్భుతం

గుమ్మలక్ష్మీపురం: తెలుగుదేశం కూటమి ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో బాగుంది. వృద్ధులు, వికలాంగులు, రైతులు, మహిళలు, యువత తదితర వర్గాల ప్రజలకు ప్రాధాన్యం కల్పించారు. అన్న క్యాంటీన్ పునరుద్ధరణ మంచి నిర్ణయం. మేనిఫెస్టో చాలా బాగుంది.

- నాగేశ్వరరావు, గుమ్మ గ్రామం

మెగా డీఎస్సీతో మేలు



ఎస్.కోట రూరల్: కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీపైన పెడతాను అనే హామీ మాలో కొత్త ఆశలు నింపుతోంది. కూటమి మేనిఫెస్టోతో మా జీవితాల్లో పెనుమార్పులు వస్తాయన్న నమ్మకం ఏర్పడింది.

- లగుడు రాము, వేములాపల్లి, ఎస్.కోట



50 ఏళ్లకే పింఛనుతో ఎంతో ఉపయోగం

సీతంపేట: ఎస్సీ, ఎస్టీలకు 50 సంవత్సరాలకే పింఛను మంజూరు చేస్తామని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున విడుదల చేసిన మేనిఫెస్టో గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. జీవో నెంబర్-3 అమలు, ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీల వంటివి ఎంతో ఉపయోగపడతాయి.

- సవర మంగయ్య, పెద్దగూడ

నిరుపేదలకు మేలు



వేపాడ: కూటమి మేనిఫెస్టో నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేవిధంగా ఉంది. నేను ఆటో నడుపుతూ జీవిస్తున్నాను. నాలాంటి వారికి మేనిఫెస్టో ఎంతో మేలుచేసేలా ఉంది. పాడి పరిశ్రమ, మహిళాభివృద్ధికి, ఉపాధి అవకాశాల కల్పనతో అభివృద్ధికి బాటలు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు.

- గోకాడ అప్పలనాయుడు, వేపాడ



మేనిఫెస్టో చాలా బాగుంది

ఎస్.కోట రూరల్: కూటమి ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టో చాలా బాగుంది. ముఖ్యంగా అన్నదాతకు ఏడాదికి రూ.20వేలు, పూర్ టూ రిచ్ వంటి పథకాలు ఆకర్షిస్తున్నాయి. రైతులకు ఏడాదికి రూ.20వేలు ఇవ్వడం వల్ల పెట్టుబడులు మిగులుతాయి.

- లగుడు సత్యం, రైతు, కుమరాం, జామి మండలం

ఉచిత గ్యాస్‌తో ఆర్థికంగా మేలు

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని చంద్రబాబు ప్రకటించడం మాలాంటి పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఊరట. ప్రస్తుతం వంట గ్యాస్ ధరలు పెరుగుతుండడం వల్ల కట్టెల పైనే వండుకుంటున్నాం.

- విజయలక్ష్మి, పార్వతీపురం పట్టణం

ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగం

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల మాలాంటి పేద, మధ్య తరగతి మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వైసీపీ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ చార్జీలు పెరగడం వల్ల ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. త్వరలోనే ఉచితంగా బస్సు ఎక్కుతామని ఆనందంగా ఉంది.

- విజయ, గృహిణి, పాలకొండ.

పింఛన్ పెంచడం ఆనందంగా ఉంది

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: బీసీలకు చెందిన అర్హులైన వారందరికీ రూ.4 వేలు పింఛను అందిస్తామని... వయోపరిమితి 50 సంవత్సరాలకు తగ్గిస్తామని ప్రకటించడం నాలాంటి వారికి ఎంతో ఆనందంగా ఉంది. టీడీపీ, జనసేన, బీజేపీలు బీసీలకు అండగా ఉండడం సంతోషం.

- కె.రాము, పార్వతీపురం

అన్ని వర్గాలకు న్యాయం

నెల్లిమర్ల: టీడీపీతో పాటు కూటమి పార్టీల నేతలు తయారు చేసిన మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నది వాస్తవం. అన్ని వర్గాల వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కీలక అంశాలను పొందుపరిచారు. నిరుద్యోగ భృతి, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, తల్లికి వందనం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి దేశానికే ఆదర్శంగా నిలుస్తాయి. ఈ మేనిఫెస్టోతో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది.

-పిల్ల అచ్చెన్నాయుడు, నెల్లిమర్ల



మేనిఫెస్టో విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

రైతులకు ఉపయోగకరంగా ఉంది

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: చంద్రబాబు రైతుల కోసం చేసిన ప్రకటన ఎంతో ఉపయోగకరంగా ఉంది. గతంలో కూడా చంద్రబాబు నాయుడు రుణమాఫీ చేశారు. ప్రస్తుతం రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారమవుతాయని ఆశిస్తున్నాను.

- ఆర్.అప్పలనాయుడు, కొమరాడ మండలం

వైసీపీ మేనిఫెస్టోను అధిగమించారు

నెల్లిమర్ల: వైసీపీ మేనిఫెస్టోతో పోలిస్తే అందరికీ ప్రయోజనాన్ని కలిగించే అంశాలతో కూటమి మేనిఫెస్టో తయారు చేశారు. అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణతో పాటు ప్రతి ఇంటికీ ఉచిత తాగునీటి కనెక్షన్, బీసీల రక్షణ చట్టం, పేదలకు ఇళ్ల స్థలం, పెళ్లి కానుక, రైతుకు ఏడాదికి రూ.20వేలు తదితర అంశాలు ప్రజల సంక్షేమానికి కీలకంగా పనిచేస్తాయి. ఈ తరహా మేనిఫెస్టో రూపకల్పన చంద్రబాబుకే సాధ్యం.

- బి.రమణ, నెల్లిమర్ల

విద్యుత్ చార్జీలు చెల్లించకపోతున్నాం

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: విద్యుత్ చార్జీలు పెరగడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. టీడీపీ కూటమి ప్రభుత్వం వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని వాగ్దానం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. నాలాంటి పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో ఊరటగా ఉంది.

- కె.కృష్ణ, పాలకొండ

రైతుకు పెట్టుబడి సాయం మంచిదే

పాలకొండ: రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇచ్చేలా మేనిఫెస్టోలో పొందుపర్చడం ఆనందంగా ఉంది. రైతులను ఆదుకోనేందుకు టీడీపీ కూటమి ముందుకు రావడం... వారికి వెన్నుదన్నుగా ఉండేలా చేస్తుంది.

- నారాయణరావు, తలవరం, వీరఘట్టం మండలం





రైతులకు సాయం అందాలి

భామిని: రైతులకు వ్యవసాయంలో ఆదాయం అంతగా ఉండదు. నిత్యం వ్యవసాయంలో ఏడాదికి ఒకసారి పంట ను అమ్మి మురిసిపోవడం తప్ప ఏమీ ఉండదు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం రైతులకు రూ.20 వేలు, బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ మంచి నిర్ణయం. ఎంతో లబ్ధి పొందుతారు.

- బోసు సూర్యారావు, రైతు, బిల్లుమడ

అత్యుత్తమమైన మేనిఫెస్టో

నెల్లిమర్ల: సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ నాయకులు రూపొందించిన మేనిఫెస్టో అత్యుత్తమమైనది. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారు. 50 ఏళ్లకే బీసీలకు పింఛను మంజూరు, డీఎస్సీపై తొలి సంతకం తదితర అంశాలు కీలకమైనవి.

- సువ్వాడ రవిశేఖర్, టీడీపీ నాయకుడు, నెల్లిమర్ల





కౌలు రైతులకు గుర్తింపు

గజపతినగరం: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందజేయాలని నిర్ణయించడం హర్షణీయం. ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలో రైతులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం ఉంది. బాబు హయాంలో కౌలు రైతులకు పథకాలు వర్తించేవి. జగన్ వచ్చాక రద్దు చేశారు.

- రాములు, జిల్లా కార్యదర్శి, కౌలు రైతుల సంఘం

యువత జీవితం బంగారం

ఎస్.కోట రూరల్: కూటమి మేనిఫెస్టో ఎంతో బాగుంది. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడితే యువత జీవితం బంగారం అవుతుందని నమ్ముతున్నాం. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయి. ఉపాధి, ఉద్యోగ కల్పన పెరుగుతుంది. గత ప్రభుత్వం మమ్మల్ని జాబ్‌క్యాలెండర్ పేరిట మోసం చేసింది. కూటమి మేనిఫెస్టో ఎంతో బాగుంది.

- పోతల బాలకృష్ణ, లొట్లపల్లి, జామి మండలం





నిరుద్యోగ భృతితో చేయూత

పాలకొండ: టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతకు రూ.3 వేలు భృతి ఇచ్చేందుకు హామీ ఇవ్వడం హర్షణీయం. నిరుద్యోగంతో ఇబ్బంది పడే యువతను ఆదుకోనేందుకు కూటమి మేనిఫెస్టోలో ప్రత్యేకంగా చేర్చడంతో యువతకు భరోసా ఇచ్చినట్లయింది.

- కె.చంద్రశేఖర్, ఓని, పాలకొండ మండలం

ఉచిత బస్సు ప్రయాణం సంతోషం

పాలకొండ: టీడీపీ కూటమి మేనిఫెస్టోలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీనివ్వడం సంతోషం. ఇది మహిళలను గౌరవించేలా ఉంది. దీనితో రవాణా చార్జీల పరంగా భారం తప్పుతుంది. దీంతో మహిళలకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వడం బాగుంది.

- కె.భవానీ, పాలకొండ





రాష్ట్రాభివృద్ధికి దోహదం

సాలూరు రూరల్: కూటమి మేనిఫెస్టో రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుంది. కేవలం పంపిణీయే కాకుండా ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనకు పెద్దపీట వేసింది. పూర్ టు రిచ్ అమలుకు.. 24 పథకాలను అమలు చేయడానికి సంకల్పించడం ముదావహం. మెగా డీఎస్సీ, ఏటా 20 లక్షల ఉద్యోగాల కల్పన, రైతులకు, మహిళలకు సాయం ఎంతో మంచి నిర్ణయం.

- డబ్బి కృష్ణ, సాలూరు

రవాణా రంగానికి ఊతం

సాలూరు రూరల్: కూటమి మేనిఫెస్టో రవాణా రంగానికి ఊతమిచ్చే విధంగా ఉంది. డ్రైవర్లను ఓనర్లుగా చేయడానికి రూ.4 లక్షల వడ్డీ రాయితీ ఇవ్వడానికి సంకల్పించడం బాగుంది. డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటు వల్ల మేలు జరుగుతుంది. డ్రైవర్లకు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, విద్యా రుణాలు అందించడానికి సంకల్పించడం బాగుంది.

- బురిడి శ్రీనివాసరావు, లారీ డ్రైవర్, సాలూరు





ఆర్యవైశ్యులకు సముచిత స్థానం

బొబ్బిలి: కూటమి మేనిఫెస్టోలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి పెద్దపీట వేయడం హర్షణీయం. కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చంద్రబాబు ప్రకటించడం ఆమోదయోగ్యమే. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎంతో ఊరటనిస్తోంది.

- అడ్డా గోవిందరాజు, తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి, ఆర్య వైశ్య సంఘ నాయకుడు

పోస్టల్ బ్యాలెట్ మరింత సరళీకృతం

● ఎన్నికల సిబ్బంది వినియోగించుకోవచ్చు

● సక్రమంగా లేకపోతే ఓటు తిరస్కరణే

(గరుగుబిల్లి)

ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో కీలకం. దీని దృష్ట్యా పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు కూడా పూర్తిస్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. విధుల్లో ఉండే వారిలో 50 శాతం మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ తీసుకుంటే.. దానిలో కొందరు ఓటు వేసినా సకాలంలో పంపించడం లేదు. మరికొందరు పోస్టల్ ఓట్లు తప్పులతడకగా ఉండడంతో వాటిని పరిగణనలోకి తీసుకోరు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని సరళీకృతం చేసింది.

ఉపయోగించే ఫారాలు

- ఫారం-12 : పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసే పత్రం
- ఫారం-13(ఎ) : ఓటరు ధ్రువీకరణ పత్రం
- ఫారం-13(బి) : కవరు లోపల పోస్టల్ బ్యాలెట్ పెట్టాల్సిన కవరు.
- ఫారం-13(సి) : కవరు-బిపైన ఉండే కవరు, రిటర్నింగ్ అధికారి తిరిగి

పంపించాల్సినవి...

- డిక్లరేషన్ బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబరు రాయకపోవడం, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ లేకపోవడం, ఓటేసిన పోస్టల్ బ్యాలెట్‌ను 13బి కవరులో పెట్టకపోవడం, పోస్టల్ బ్యాలెట్, డిక్లరేషన్‌లో ఒకే కవరులో పెట్టడం వల్ల ఓటు తిరస్కరణకు గురవుతుంది. బ్యాలెట్‌లో సంతకం చేయడం, ఓటు రహస్యతను కాపాడకపోవడం, ఏ అభ్యర్థికీ చెందకుండా మార్క్ చేయడం వంటి కారణాల వల్ల ఓటు తిరస్కరణకు గురవుతుంది.
- ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులకు ఉత్తర్వులతో పాటు ఫారం-12 అందజేస్తారు. ఫారం-12ను పూర్తిగా నింపి రిటర్నింగ్ అధికారికి ఎన్నికల మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కేంద్రంలో అందించాలి. ఉద్యోగికి అదే ఆర్వో పరిధిలోని నియోజకవర్గంలో ఓటు ఉన్నట్లయితే పోస్టల్ బ్యాలెట్ నేరుగా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా అందజేస్తారు.
- ఉద్యోగి ఫారం-12తో పాటు ఎన్నికల విధుల ఉత్తర్వులు కాపీ, ఓటరు గుర్తింపు కార్డు, ఉద్యోగి గుర్తింపు కార్డు, జెరాక్స్ కాపీలు జత చేయాలి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో రెండో విడత శిక్షణ సమయంలో ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోస్టల్ బ్యాలెట్ డ్రాప్‌బాక్స్ ఏర్పాటు చేస్తారు.
- ఉద్యోగులంతా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఫారం-13 కవరు-బిలో మార్క్ చేసిన పోస్టల్ బ్యాలెట్ పొందుపరిచి కవరుతో పాటు ధ్రువీకరణ పత్రం-13ఎ గెజిటెడ్ అధికారి సర్టిఫై చేసి సంతకంతో కవర్-బి (13సి)లో పొందుపరిచి డ్రాప్ బాక్సులో వేయాలి. లేదా ఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాక్సులో వేయవచ్చు. లేదా ఆర్వోకు నిర్ణీత సమయంలో చేరే విధంగా పోస్టు ద్వారా పంపించవచ్చు. కవర్‌కు ఏ విధమైన పోస్టల్ స్టాంపులు అంటించాల్సిన అవసరం లేదు. పోలింగ్‌కు



ఏడు రోజులు ముందు వరకు ఫారం-12, సంబంధిత పత్రాలు అందించి ఆర్వో నుంచి పోస్టల్ బ్యాలెట్ పొందవచ్చు.

జన కేతనం
ఆంధ్రజ్యోతి
బుధవారం 1 మే 2024



విద్యుత్ వెలుగుల్లో విజయనగరం కోట

రాజంటే... అతడే!



పీవీజీ రాజు విగ్రహం

- ధర్మదాతగా పేరు
- ఎందరికో విద్యాదానం
- నేడు పీవీజీ రాజు శత జయంతి

(విజయనగరం రూరల్)

దక్షిణ భారతదేశంలోనే ఆఖరి పట్టాభిషిక్తుడైన రాజుగా పూసపాటి విజయరామ గజపతిరాజు (పీవీజీ రాజు) గుర్తింపు పొందారు. ధర్మదాతగా.. విద్యా ప్రదాతగా పేరొందారు. అయన చేసిన సేవలు అజరామరం. సోషలిస్టు పార్టీకి ప్రధాన బాధ్యుడిగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన సేవలు అందించారు. గాంధీజీ కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా మెసిలేవారు. నిరాడంబర జీవితం ఆయన నైజం. పట్టాభిషిక్తుడైన రాజైనప్పటికీ... నిరాడంబర జీవితాన్ని గడిపి ప్రజా అభ్యుదయానికి, సమసమాజ స్థాపనకు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి. రాజాభరణాలు రద్దు చేసిన సమయంలో తనకు సొంతంగా సంక్రమించిన వజ్ర, వైఢూర్యాలను స్వయంగా అప్పటి ప్రధాని నెహ్రూకి అందజేసిన సహృదయుడు పీవీజీ. సువిశాల ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తన ఆస్తులన్నీ మాన్సాస్ ట్రస్టుగా ఏర్పాటు చేసి... పేదలకు విద్యాదానాన్ని చేసిన విద్యాప్రదాత ఆయన. విజయనగరం ఉన్నంత వరకూ ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం మాన్సాస్ ట్రస్ట్‌లో 108 దేవాలయాలు ఉన్నాయి. పీవీజీ రాజు నెలకొల్పిన ఈ ట్రస్టుకు ఆయన మరణానంతరం అప్పటి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, మాజీ ఎంపీ పీవీజీ రాజు పెద్ద కుమారుడైన పూసపాటి ఆనందగజపతిరాజు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు వైస్ చైర్మన్‌గా ఉండేవారు. ఆనందగజపతిరాజు మరణానంతరం మాన్సాస్ ట్రస్టుకి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 108 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా అశోక్‌గజపతిరాజు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బాలికా విద్యను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రాథమిక విద్య కోసం ఒక స్కూల్, ఉన్నత విద్య కోసం కోటలో మహారాజా మహిళా కళాశాలను ఏర్పాటు చేశారు. ఈ విధంగా వెనుకబడిన ప్రాంతాలైన విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఎంతో మంది బాలికలు మహారాజా కళాశాలలో ఉన్న మహిళా కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలు, పదవులు చేపట్టారు. మహారాజా మహిళా కళాశాల ఖ్యాతిని ఇనుమడింపజేశారు. సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో విజయనగరంలో చదువుకునే వారికి ఉచితంగా భోజనం పెట్టే బృహత్తర కార్యక్రమానికి కూడా పీవీజీ రాజే శ్రీకారం చుట్టారు. ఆ తరువాత మాన్సాస్ ట్రస్టు, సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్తలుగా బాధ్యతలు చేపట్టిన ఆనంద గజపతిరాజు, అశోక్‌గజపతిరాజు కూడా వాటిని కొనసాగించారు.. మాన్సాస్ పరిధిలో చింతలవలసలోని ఇంజనీరింగ్ కళాశాలతో పాటు, ఫూల్‌బాగ్‌లో పీజీ కళాశాల, కోట, వందేళ్ల చరిత్ర కలిగిన ఎంఆర్ అటానమస్ కళాశాలను ఏర్పాటు చేసి, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్టణంలోని కొన్ని ప్రాంతాల విద్యార్థులు ఇక్కడ ఉన్నత విద్యను అభ్యసించే విధంగా పీవీజీ చేసిన కృషి చిరస్మరణీయం. 1924 మే 1న ఆయన జన్మించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన శత జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు. భౌతికంగా ఆయన లేకపోయినా, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు, త్యాగాలు, ప్రజాసేవా కార్యక్రమాలు, నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శంగా నిలవనున్నాయి.



మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో పీవీజీ రాజు

నేటి కార్యక్రమాలు

- పెద్దచెరువు రోడ్డుకు ఆనుకొని ఉన్న పీవీజీ ఘాట్‌లో దివంగత పీవీజీ రాజుకి కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులు ఉదయం 9 గంటల ప్రాంతంలో నివాళులు అర్పిస్తారు.
- కోటలో ఉన్న పీవీజీ రాజు విగ్రహానికి మాన్సాస్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నివాళులర్పిస్తారు.
- చింతలవలస ఇంజనీరింగ్ కళాశాలలో పీవీజీ రాజు జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు, కళాశాల ఆవరణలో ఉన్న పీవీజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తారు.
- విజయనగరంలోని దాసన్నపేట, నవాబుపేటలో ఉన్న పీవీజీ రాజు విగ్రహం వద్ద ప్రసాదుల సేవా ట్రస్టు నిర్వాహకుడు, టీడీపీ నాయకుడు ప్రసాదుల ప్రసాద్ ఆధ్వర్యంలో శతజయంతి కార్యక్రమం నిర్వహిస్తారు.

విద్యుత్ వెలుగుల్లో కోట

పీవీజీ రాజు శత జయంతి సందర్భంగా విజయనగరం కోటను సుందరంగా అలంకరించారు. రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. రంగు రంగుల విద్యుత్ దీపాల వెలుగులో కోట శోభాయమానంగా కనిపిస్తోంది.



ఆ ప్రకటనలు ఇప్పుడేవీ?

గతంలో ఎన్నికలు వచ్చాయంటే గోడ కనబడితే ప్రచార ప్రకటనలు కనిపించేవి. గోడలపై అభ్యర్థులు పేరు, పార్టీ, గుర్తు తదితర వివరాలు బొమ్మలుగా వేసే వారు. పదేళ్ల కిందటి వరకు ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఆయా పార్టీల నాయకులు ఖాళీగా ఉన్న గోడలను రిజర్వ్ చేసుకునేవారు. పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడమే ఆలస్యం. వెంటనే ప్రచార రాతలతో గోడలను నింపేసే వారు. ఎన్నికల సమయంలో వివాహం వంటి శుభకార్యాలు ఉన్నా సరే ఇంటికి రంగు వేయించుకునేందుకు యజమానులు వెనుకాడేవారు. కాలక్రమేణా గోడమీద రాతలు మాయమయ్యాయి. సోషల్ మీడియా పుణ్యమాని మునుపటి ప్రచారం.. రాతలు కనుమరుగయ్యాయి. దీంతో అప్పటిదాకా గోడమీది రాతలతో ఉపాధి పొందుతున్న కార్మికులకు కూడా పనిలేకుండా పోయింది.

- విజయనగరం

అక్కడ పూర్తి కాలం పదవిలో ఉండాల్సిందే..

విజయనగరం: మన దేశంలో ప్రజాప్రతినిధుల రాజీనామా అన్న పదాన్ని తరచూ వింటుంటాం. అవినీతి ఆరోపణలు వచ్చిన సమయంలో, బాధ్యతలను సరిగా నిర్వర్తించని సమయంలో పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తుంటాయి. మన చట్టసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలంటే ఆ పత్రాన్ని స్పీకర్‌కు అందించవచ్చు. బ్రిటన్‌లో అనుసరించే విధానం భిన్నంగా ఉంటుంది. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన సభ్యుడు తన పదవీ కాలం పూర్తయ్యే వరకు పదవిలో ఉండాల్సిందే. రాజీనామా అన్న పదమే ఉండదు. 300 ఏళ్ల కిందటే అక్కడి చట్టసభల్లో పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేసేందుకు వీలులేకుండా తీర్మానించారు. ఓటరు ఇచ్చిన తీర్పుకు విలువ ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎన్నికైన వ్యక్తి పూర్తికాలం పదవిలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సిందే.

జెండా మోయడానికి సిద్ధం!

- పార్టీలతో సంబంధం లేదు
- కూలీలే కార్యకర్తలుగా
- అన్ని పార్టీల్లోనూ అదే తీరు

(గరుగుబిల్లి)

వేసవి వచ్చిందంటే సహజంగా నిర్మాణ రంగంలో పనులు వేగంగా జరుగుతుంటాయి. ఈ పనులపై ఆధారపడి జీవించే వారికి డబ్బుకు కొరత ఉండదు. శీతల పానీయాల కంపెనీల్లో సైతం వేసవిలో పనులు ఎక్కువగా ఉంటుండటంతో పర్మినెంట్‌తో పాటు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకుని పనులు చేయించుకుంటారు. ప్రస్తుతం ఎన్నికలు రావడంతో కూలీ పనులపై ఆధారపడి జీవించే వారంతా ...తాత్కాలికంగా వాటిని పక్కన పెట్టి.. రాజకీయ నేతల వెంట తిరిగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఏ పార్టీ నాయకుడన్నది ముఖ్యం కాదు. డబ్బులు ఎంత ఇస్తారు.. కొందరైతే రాత్రికి చేతిలో మందు బాటిల్ పెడతారా? లేదా? పగలు తిండి ఖర్చులు ఇస్తారా? లేదా? అన్నది మాత్రమే ఆలోచిస్తున్నారు. అలా ఇచ్చేవారికే జైకొడతారు. కూలీ పనులకు వెళ్లే వారిలో చాలామంది ఈ తరహా పనికి సిద్ధపడుతుండటంతో రాజకీయ నేతల పని మరింత సులభమైంది. టికెట్ తెచ్చుకునే ముందు అధిష్ఠానం వద్ద బలం చూపించుకోవడం మొదలు, ఇంటింటికీ ఎన్నికల ప్రచారానికి, నామినేషన్ వేసేటప్పుడు మందీమార్బలంతో ర్యాలీగా వెళ్లడానికి.. పార్టీల అధినేతలు వచ్చినప్పుడు చేసే హంగామా... ఇలా ఒకటేంటి అనేక సందర్భాల్లో కూలీలే కార్యకర్తల్లా ఉపయోగపడుతున్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఈ రాజకీయ 'ఉపాధి' ఎంతో కొంత మొత్తం చేతికి అందేలా చేస్తోంది. ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరు..ముగ్గురు ఇలా రోజంతా ప్రచారాన్ని భుజాన మోస్తున్నారు.

అందరి చూపు ఇటువైపే...

నేతలంతా ఎన్నికల ప్రచారానికి వెళ్లడానికి ఎండ లేని సమయం చూసుకుని బయలుదేరుతున్నారు. దీంతో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో రాజకీయ నేతల వెంట వెళ్లడం వల్ల కూడా ఎండ దెబ్బ తక్కువగా ఉంటుందన్న ఆలోచనతో కూలీల చూపంతా రాజకీయ ఉపాధిపైనే ఎక్కువ. ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించడానికి వాహనాలు ఏర్పాటు చేస్తుండటంతో మరింత సౌలభ్యంగా ఉంటోంది.



అమ్మో.. డబ్బు!

- నగదు, విలువైన వస్తువులను పట్టుకెళ్లేందుకు వెనకడుగు
- ఎన్నికల అధికారులకు పట్టుబడితే తిరిగి రావన్న భయం
- ఎక్కడికక్కడ కాపుకాస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్‌లు



(శృంగవరపుకోట)

... సార్.. ఇప్పుడు నాకు ఎక్కువ మొత్తంలో డబ్బులు అవసరం. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అందువల్ల భూమి, బంగారు ఆభరణాలపై రుణం ఇవ్వండి. ఎన్నికల తరువాత నా పేరిట ఉన్న ప్లాట్‌ను అమ్మి అప్పు తీర్చేస్తాను. ఇప్పుడు అమ్మినా... కొనగోలు దారుడి నుంచి డబ్బులు తీసుకోలేను. అతను నా ఇంటికి పట్టుకొచ్చి నా... నేను అతని ఇంటికి వెళ్లి తెచ్చుకున్నా ఎన్నికల అధికారులకు పట్టుబడితే ఇబ్బంది పడాలి. నిబంధనల ప్రకారం వారికి లెక్కలు చెప్పలేను. ఎంతోకొంత సొమ్ము సీజ్ అవుతుంది. అదే మీరిచ్చిన రుణానికి ఆధారం ఉంటుంది. అందువల్ల ఇబ్బంది ఉండదు.

- ఇది ఎస్.కోటలోని ఓ బ్యాంకు మేనేజర్‌తో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సంభాషణ

ఇప్పుడు ఎవరి నోట విన్నా ఇదే మాట. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ఆధారాలు లేకుండా డబ్బులతో బయటకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ భయపడుతున్నారు. అప్పుల వాళ్లు తిరిగి డబ్బులు ఇచ్చేస్తామన్నా తీసుకొనేందుకు అప్పిచ్చినవారు జంకుతున్నారు. ఇంటికి పట్టుకొచ్చి ఇవ్వాలని వీరు.. మీరే వచ్చి తీసుకెళ్లండని వారు వాదులాడుకుంటున్నారు. దీంతో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతే ఇవ్వండంటూ అప్పు ఇచ్చిన వారు తిరిగి బతిమాలుకోవలసి వస్తోంది. బ్యాగులో డబ్బులొక్కటే కాదు విలువైన వస్తువులు పట్టుకు వెళ్లాలన్నా చెమటలు పడుతున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల సంఘం సూచన మేరకు డబ్బు, బంగారం, వెండి, విలువైన వస్తువులు, చీరలు ఇలా ఎన్నికలను ప్రభావితం చేసే వస్తువులేవీ రవాణా చేయకుండా అధికారులు కట్టడి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మూడు మ్యాక్సీ క్యాబ్ వాహనాలను అందించారు. మండల స్థాయిలో పనిచేసే ఈవోపీఆర్డీలు, వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ ఇంజనీరింగ్ తదితర శాఖల అధికారులతో పాటు పోలీసు శాఖ నుంచి ఏఎస్ఐ, హెచ్‌సీ, ఇద్దరు కానిస్టేబుల్స్‌తో ఫ్లయింగ్ స్క్వాడ్ (తనిఖీ బృందాలు)లు ఏర్పాటు చేశారు. వీరంతా నిత్యం రోడ్లపై కాపు కాస్తూ.. నిఘా పెట్టి పట్టుకుంటున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లకు డబ్బు, మద్యం, చీరలు, బంగారం, వెండి, ఇతర అనేక రకాలైన వస్తువులను ఇచ్చి ప్రలోభాలకు గురిచేస్తారు. దీన్ని అరికట్టేందుకు ఎన్నికల సంఘం ఇలా నిఘా పెట్టింది. ఇప్పుడిది రియల్ ఎస్టేట్ తదితర వ్యాపారులకు ఇబ్బందిగా మారింది.





ఎస్.కోట మండలం వెంకటరమణపేట కూడలిలో తనిఖీలు చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ (ఫైల్)

ఇప్పటి వరకు ఇలా...

ఇలా గత రెండు రోజుల క్రితం వరకు రూ.1.04 కోట్లు నగదు, రూ.29.75 లక్షల విలువ గల మాదక ద్రవ్యాలు, రూ.14,372 లీటర్ల మద్యం, రూ.1.85 కోట్లు విలువైన ఆభరణాలు, రూ.17.13 లక్షల విలువ కలిగిన వివిధ రకాల వస్తుసామగ్రిని సీజ్ చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం రూ.50 వేలు దాటి నగదు తీసుకుని వెళ్లకూడదు. ఈ విలువకు మించి ఎటువంటి వస్తువులు తీసుకెళ్లినా ఎన్నికల అధికాలు స్వాధీనం చేసుకుంటున్నారు. వీటిని స్వాధీనం చేసుకుంటున్న సమయంలో ఫొటోలు, వీడియోలు తీస్తున్నారు.

ఇంతకన్నా ఇంకేం కావలి!

- ఒకే ఇంట్లో నలుగురు ఎమ్మెల్యేలు
- వేర్వేరు నియోజకవర్గాల నుంచి కావలి కుటుంబ సభ్యులు ప్రాతినిధ్యం

అరుదైన అవకాశం



ప్రతిభాభారతి

(విజయనగరం)


ఒకే వ్యక్తి నాలుగైదుసార్లు ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎన్నిక కావడం చూశాం. కానీ, ఒకే ఇంట్లో నలుగురు వ్యక్తులు ఎమ్మెల్యేలుగా పని చేయడం అరుదు. అటువంటి అరుదైన అవకాశం ఉమ్మడి జిల్లాలోని కావలి కుటుంబ సభ్యులకు దక్కింది. ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1983 నుంచి 1999 వరకు వరుసగా ఐదుసార్లు కావలి ప్రతిభాభారతి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి, స్పీకర్‌గా పనిచేశారు. ఆమె తండ్రి కొత్తపల్లి పున్నయ్య పొందూరు, చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు తొలినాళ్లలో ఎమ్మెల్యేగా వ్యవహరించారు. ఎమ్మెల్యేగా ఉంటూనే శ్రీకాకుళం జడ్పీ వైస్ చైర్మన్‌గా కూడా పని చేశారు. ఎమ్మెల్యేగా ఉండగానే జిల్లా జడ్జిగా ఎన్నికయ్యారు. పున్నయ్య హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. పున్నయ్య సోదరుడు కొత్తపల్లి నరసయ్య 1972లో పాలకొండ నుంచి, 1978లో ఎచ్చెర్ల నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ప్రతిభా భారతి తాత కావలి నారాయణ శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి 1955లో శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ప్రతిభా భారతి తల్లి లీలావతి సంతకవిటి మండలంలోని కావలి సర్పంచ్‌గా వ్యవహరించారు. ప్రతిభాభారతి కుమార్తె గ్రీష్మ టీడీపీలో చురుగ్గా పనిచేస్తున్నారు.



నారాయణ



పున్నయ్య



నరసయ్య

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్


ట్రాన్స్‌ఫార్మర్ వద్ద బయటకు వేలాడుతున్న విద్యుత్ తీగలు

మక్కువ: మండలంలోని మార్కొండపుట్టి గ్రామంలో రహదారి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర స్థితిలో ఉంది. విద్యుత్ తీగలు బయటకు వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ప్రమాదవశాత్తు చిన్నపిల్లలు ఆటలాడుతూ అటుగా వచ్చినా, పశువులు ఆ ప్రాంతంలో సంచరించినా బయటకు వేలాడుతున్న ఆ విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురి కావచ్చు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖాధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పనివేళలు సక్రమంగా పాటించాలి


వేతనదారులతో మాట్లాడుతున్న ఏపీడీ రమేష్ రామన్న

మక్కువ: ఉపాధి హామీ వేతనదారులు పనివేళలు సక్రమంగా పాటించాలని ఏపీడీ రమేష్ రామన్న అన్నారు. మండలంలోని శంబర, డి-శిర్లాం పరిధిలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారులు ఉదయం, సాయంత్రం ఎండ తీవ్రత తగ్గుముఖం పట్టిన తర్వాత పనులు చేయాలని సూచించారు. గరిష్ట వేతనం రూ.300 దక్కేలా పనులు చేయాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పని ప్రదేశాల్లో టెంట్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. మస్తర్లలో తేడా వస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీవో జి.నాగలక్ష్మి, ఉపాధి హామీ ఏపీవో ఈశ్వరమ్మ, వేతనదారులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సత్యనారాయణ

పాలకొండ: పాలకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యర్రాపాత్రుని సత్యనారాయణ ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదుల కార్యాలయంలో సీనియర్ న్యాయవాది ఉత్తరావల్లి మురళీమోహన్ అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యర్రాపాత్రుని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా కిమిడి వెంకట రమణ, కార్యదర్శి పల్లా మునుస్వామి, జాయింట్ సెక్రటరీగా ఎం.వెంకటేశ్వరరావు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ అధ్యక్షుడు గొర్లె సత్యంనాయుడు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. న్యాయవాదులు సీమల కృష్ణారావు, బి.రామ్మోహన్, ఎ.శివదాసు, ఎ.గోవిందరావు, ఎం.గోవిందరావు, ఎం.జగన్మోహన్‌రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డీబీటీ పద్ధతిలో 6,892 పింఛన్లు

జియ్యమ్మవలస: మండలంలో మే నెలకు సంబంధించి పింఛన్లు సగానికి పైగా డీబీటీ పద్ధతిలో బ్యాంకు ద్వారా పంపిణీ చేస్తామని ఎంపీడీవో పి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 9,110 పింఛన్లు ఉండగా, అందులో 6,892 పింఛన్లు బ్యాంకు అకౌంట్‌కు డీబీటీ పద్ధతిలో జయ చేస్తామని చెప్పారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

సాలూరు రూరల్: సాలూరు నియోజకవర్గంలో ఓటరు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం ఊపందుకుంది. నియోజకవర్గంలో 2 లక్షల 4వేల 459 మంది ఓటర్లు ఉన్నారు. సాలూరు అర్బన్, రూరల్, పాచిపెంట, మక్కువ, మెంటాడ మండలాల్లో మంగళవారం ఎన్నికల సిబ్బంది ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యేగా గిరిజనులకు చేసేదేమిటి?

పాచిపెంట: ఎమ్మెల్యేగా పీడిక రాజన్నదొర గిరిజనులకు చేసిన అభివృద్ధి ఏమిటని ఆదివాసీ వికాస పరిషత్ మండల గౌరవ అధ్యక్షుడు మంచాల ఆదినారాయణ దొర ప్రశ్నించారు. అయన పాచిపెంటలో మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. 2004 ఎన్నికల్లో తాను సాలూరులో పోటీకి నామినేషన్ వేశానన్నారు. అయితే గిరిజనాభివృద్ధి చేస్తానని ఇప్పటి మంత్రి రాజన్నదొర నాడు హామీ ఇవ్వడంతో తాను అప్పట్లో ఎన్నికల బరి నుంచి తప్పుకున్నానని చెప్పారు. ప్రస్తుతం గిరిజన సమస్యలపై మంత్రి ఇంటికి వెళ్లినా పట్టించుకోరని ఆరోపించారు. గిరిజన సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25న రిజిస్టర్ పోస్ట్ లేఖను పంపినా ఇప్పటి వరకు సమాధానం లేదన్నారు.

గృహిణి ఆత్మహత్య

భోగాపురం: భోగాపురం పంచాయతీ అప్పన్నపేట గ్రామంలో అదే గ్రామానికి చెందిన వనుం నరసమ్మ(37) అనే గృహిణి మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వనుం నరసమ్మకు భర్త సన్యాసిరావుతో వంట విషయంలో తగాదా జరిగింది. శనివారం రాత్రి భోజనంలో చారు చేయలేదని నరసమ్మ, సన్యాసిరావుల మధ్య మాటామాటా పెరిగింది. దీంతో ఇద్దరూ భోజనం చేయకుండానే నిద్రపోయారు. ఉదయం లేచి చూసేసరికి ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్య మృతిపై సన్యాసిరావు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా తాత్సరం చేయడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ పి.సూర్యకుమారి అనుమానిత కేసుగా న మోదు చేశారు. ఆ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు కాగా, ఒకరు ఇటీవల మృతి చెందారు మరొకరికి వివాహం అయిపోయింది.

ప్రేమ పేరుతో మోసగించిన వ్యక్తికి జైలు శిక్ష

భోగాపురం: ప్రేమ పేరుతో యువతిని మోసగించిన వ్యక్తికి కోర్టు పదేళ్ల జైలు శిక్ష విధించినట్టు సీఐ ఎ.రవికుమార్ మంగళవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి చెల్లుబోయిన నరేష్ ఐదేళ్లగా ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. దీంతో బాధితురాలు 2020 మార్చి 16న ఆ వ్యక్తిపై భోగాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ సీహెచ్ శ్రీధర్ కేసు దర్యాప్తు చేశారు. అనంతరం మహిళా కోర్టులో కేసు విచారించారు. ఎస్పీ దీపిక ఉత్తర్వుల మేరకు టాప్ ప్రయారిటీ కేసుగా పరిగణించి సీఐ ఎ.రవికుమార్ సాక్షులను కోర్టులో సకాలంలో ప్రవేశ పెట్టారు. దీంతో నింది తుడికి కోర్టు పదేళ్ల జైలుశిక్ష, రూ.30వేలు జరిమానా విధించింది.

గడ్డివాములు దగ్ధం


మంటలను అదుపు చేస్తున్న సిబ్బంది

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డివాములు దగ్ధమ య్యాయి. గ్రామానికి చెందిన గంటా వీరప్పడు, కొర్రాయి సూర్యనారాయణలకు చెందిన గడ్డివా ములకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని, మంటలు వ్యాపించాయి. గజపతినగరం అగ్నిమాపక కేంద్రం సి బ్బంది వచ్చి మంటలను అదుపు చేసి పక్కనే ఉన్న మిగతా గడ్డివాములకు మంట లు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.20వేల ఆస్తి నష్టం వాటిల్లినట్టు అగ్నిమాపక అధికారి ఎంఎస్‌వీ రవిప్రసాద్ తెలిపారు.

మద్యం సీసాల స్వాధీనం

జామి/శృంగవరపుకోట రూరల్: మండలంలోని లోట్లపల్లి ప్రభుత్వవైన్స్ నుం చి అక్రమంగా తరలిస్తున్న 43 మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు ఎస్‌ఈబీ ఎస్ఐ ఫణీంద్రబాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ లోట్లపల్లి ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి మద్యం తరలుతుందన్న సమాచారంతో దాడి చేసి, పట్టుకెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, దీనికి సహకరించిన షాపు సూపర్‌వైజర్‌పైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ● శృంగవరపుకోట మండలం బొడ్డవర ప్రభుత్వ వైన్స్ దుకాణానికి పక్కనే నడుపుతున్న బెల్ట్‌షాప్ వద్ద ఏడు మద్యం సీసాలు స్వాధీ నం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: జగదీశ్వరి


ప్రచారం చేస్తున్న కూటమి అభ్యర్థి జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కూటమి కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురం మండలం లక్కగూడ, మొరము, కొండవాడ పంచాయతీ పులిగూడ, వత్తాడ, కొండవాడ, ఒప్పంగి, ఆలవడ్డ, కురాసింగి, కప్పలవలస, మూలజమ్ము గ్రామాల్లో జగదీశ్వరితో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, జనసేన నాయకుడు కడ్రక మల్లేష్ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరికి సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు కమలం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళ కార్య నిర్వాహక కార్యదర్శి బిడ్డిక పద్మావతి, మాజీ ఎంపీటీసీ కడ్రక కళావతి, మాజీ ఎంపీపీ లక్ష్మణరావు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

● గిరిజన ప్రాంతంలో జీవో నెం-3ను పునరుద్ధరించి గిరిజనులకు ఉద్యోగాలు కేటాయిస్తామని టీడీపీ ప్రభుత్వం ప్రకటించడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వరి తెలిపారు. గిరిజనుల కోసం సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో కేటాయించడం, మౌలిక వసతుల కల్పన తదితర హామీలను మేనిఫెస్టోలో పొందుపర్చడం హర్షణీయమన్నారు.

● **కురుపాం:** కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి, ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతను గెలిపించాలని కోరుతూ మండలంలోని బియ్యాలవలస, గొటివాడ పంచాయతీలోని గ్రామాల్లో టీడీపీ మండల కన్వీనర్ కేవీ కొండయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, మాజీ ఎంపీపీ జీవీ రమణమూర్తి పాల్గొన్నారు. ● **కొమరాడ:** పాలెం పంచాయతీలోని గ్రామాల్లో టీడీపీ మండల కన్వీనర్ ఉదయశేఖర్ పాత్రుడు మంగళవారం ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు ఎస్.మధుసూదనరావు, డి.వెంకట్‌నాయుడు, సుదర్శన్‌రావు, తదితరులు పాల్గొన్నారు. ● **జియ్యమ్మవలస:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఎంతో అవసరమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, టీడీపీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ అన్నారు. మండలంలో పిప్పలభద్ర, పరజపాడు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బొంగు సురేష్, టీడీపీ నాయకులు దాసరి రామరావు, ఎం.సత్యంనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌తో ప్రజలకు మేలు: జయకృష్ణ


జనసేనలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న జయకృష్ణ

వీరఘట్టం: సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని కూటమి పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జయకృష్ణ అన్నారు. ఆయన వీరఘట్టం మండలంలోని హుస్సేన్‌పురం, రేగులపాడు, కత్తులకవిటి, వండువ గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో పలువురు వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. వారికి జయకృష్ణ పార్టీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. హుస్సేన్‌పురం గ్రామం నుంచి మాజీ సర్పంచ్ కూరంగి జగన్నాథం, కాళ్ల తాతబాబు, సీతారాంతో పాటు వైసీపీ నాయకులు జనసేనలో చేరారు. వండువ గ్రామ నుంచి సుమారు వంద కుటుంబాలు జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కృష్ణమూర్తినాయుడు, ఉదయాన ఉదయ్‌భాస్కర్, అనీల్‌బాబు, ఉమా తదితరులు ఉన్నారు.

ప్రజలందరూ జనసేన వైపే..

వీరఘట్టం: నియోజకవర్గంలోని ప్రజలందరూ జనసేన వైపే ఉన్నారని తెలగ, బలిజి, కాపు, జేఏసీ సౌత్ ఇండియా కన్వీనర్ దాసరి రాము అన్నారు. వండువలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్‌కళ్యాణ్‌కు తెలగ, బలిజ, కాపు కులస్థులందరూ అండగా నిలవాలని కోరారు. కూటమి అభ్యర్థి నిమ్మక జయకృష్ణను గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. టీడీపీ, జనసేన పాలకొండ నియోజకవర్గ సమన్వయకర్త పాలవలస యశస్విని మాట్లాడుతూ పాలకొండ, వీరఘట్టం మండలాల్లో కాపు సామాజిక వర్గానికి చెందినవారంతా జయకృష్ణను గెలిపించాలని కోరారు. కూటమి అభ్యర్థి జయకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి గత పది సంవత్సరాల్లో గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సమస్యపై శ్రద్ధ చూపలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతు బజారు ఏర్పాటు చేస్తామని, కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తామని చెప్పారు. కూటమి నాయకులు గర్భాపు సత్తిబాబు, కృష్ణమూర్తినాయుడు, ఉదయాన ఉదయ్‌భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేయండి

ఈనెల 2న మధ్యాహ్నం మూడు గంటలకు పవన్‌కళ్యాణ్ పాలకొండలో నిర్వహించే సమావేశం, ర్యాలీని విజయవంతం చేయాలని కూటమి అభ్యర్థి నిమ్మక జయకృష్ణ విజ్ఞప్తి చేశారు.

రాక్షస పాలనకు చరమగీతం పాడాలి

● కూటమి సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి


టీడీపీలోకి చేరిన వారిని ఆహ్వానిస్తున్న సంధ్యారాణి

మక్కువ: రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. మండలంలోని కవిరిపల్లి, మార్కొండపుట్టి పంచాయతీల పరిధిలో కవిరివలస, కాకనివానివలస, బట్టివలస, పెద్ద ఊటగడ్డ గిరిజన గ్రామాల్లో ఆమె మంగళవారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి విజయంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వస్తున్న ఎన్నికల్లో వైసీపీ భూస్థాపితం ఖాయమన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

● కాకనివానివలస గ్రామంలో 50 కుటుంబాలు సంధ్యారాణి సమక్షంలో టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్, సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, డాక్టర్ పి.మల్లేశ్వరరావు, బొంగు వాసుదేవరావు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

సంధ్యారాణికి అస్వస్థత

కూటమి అభ్యర్థి సంధ్యారాణి మంగళవారం మార్కొండపంచాయతీ పెద ఊటగెడ్డలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన టీడీపీ శ్రేణులు ఆమెను వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లి, నీళ్లు అందించి ప్రథమ చికిత్స చేశారు. అనంతరం వాహనంలో సాలూరు పట్టణానికి తరలించారు.

టీడీపీలో చేరిక

మెంటాడ: కొంపంగి మాజీ ఉప సర్పంచ్ కూనిబిల్లి శ్రీనివాసరావు వైసీపీని వీడి మంగళవారం టీడీపీలో చేరారు. ఆయనతో పాటు సుమారు 50 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి టీడీపీ మండల అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలకు అండగా ఉంటాం

● కూటమి పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి విజయచంద్ర


ప్రచారంలో పాల్గొన్న కూటమి అభ్యర్థి విజయచంద్ర

పార్వతీపురం రూరల్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయచంద్ర అన్నారు. మండలంలోని డీకేపట్నం, జిల్లేడువలస, అడారు, సంధివలస, తాడంగివలస, గుడారివలస తదితర గిరిజన గ్రామాల్లో ఆయన మంగళవారం ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, అలాగే అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

విజయచంద్ర విజయం తథ్యం

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: పార్వతీపురం నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోనెల విజయచంద్ర విజయం తథ్యమని టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు బొడ్డు పైడిరాజు అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విష జ్వరాలతో గిరిజన గ్రామాల ప్రజలు బాధపడుతుంటే కనీసం వైద్య ఆరోగ్యశాఖ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కూడా స్పందించడం లేదన్నారు. విజయచంద్ర విజయం కోసం ప్రతిఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి.రవికుమార్, పార్టీ కౌన్సిలర్ టి.వెంకటరమణ, పార్టీ నాయకుడు కోలా మధుసూదనరావు, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు పాలకొండ రాజశేఖర్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మజ్జి వెంకటేష్, బీజేపీ నాయకుడు పేర్రాజు పాల్గొని, మాట్లాడారు. పార్వతీపురం పురపాలక సంఘ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని ఆరోపించారు. త్వరలోనే పార్వతీపురం రానున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి పూర్తిస్థాయిలో నివేదిక అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు హనుమంతు శంకర్, వంగల దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా

యువ ఓటర్లకు ఆహ్వాన పత్రిక


ఆహ్వానపత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్

రాయగడ: యువ ఓటర్లను ఓటు వేసే దిశగా వారికి ఆహ్వానపత్రికలు అందజేస్తామని కలెక్టర్, ఎన్నికల అధికారి మనోజ్‌సత్యవాన్ మహాజన్ తెలిపారు. ఈమేరకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్తు సమావేశ హాలులో ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ ఏడాది 18 ఏండ్లు నిండిన 20,191 మంది యువ ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారని ఆయన చెప్పారు. వారందరికీ ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలక్టర్ కళ్యాణి సంఘమిత్రదేవి, జడ్పీ కార్యనిర్వాహణాధికారి నిహార్‌రంజన్ కహర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

● పోలీసుల అదుపులో మహిళ


పోలీసుల అదుపులో గంజాయితో పట్టుబడిన మహిళ

రాయగడ: స్థానిక రైల్వేస్టేషన్ వద్ద గంజాయితో ఓ మహిళను అబ్కారీ శాఖాధికారులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద మంగళవారం అనుమానాస్పదంగా ఓ మహిళా తిరుగాడుతున్నట్లు అందిన సమాచారం మేరకు అబ్కారీ శాఖాధికారులు అక్కడకు చేరుకున్నారు. అనుమానాస్పదంగా తిరుగు తున్న మహిళ ను అదుపులోకి తీసుకుని, బ్యాగులు తనిఖీ చేశారు. బ్యాగులో 11.750 కిలో గ్రాముల గం జాయి లభించింది. మహిళను గీతాబిహార్‌గా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, కోర్టుకు తరలించారు.

బీజేడీ అభ్యర్థుల విజయానికి పాటుపడదాం

రాయగడ: అధికార పార్టీ బీజేడీ అభ్యర్థుల విజయానికి అందరం పాటుపడదామని కాపు సంఘం ప్రతినిధి, బీజేడీ సీనియర్ నాయకుడు, లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు కొండబాబు అన్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి స్థానిక రింగ్‌రోడ్డులో కొండ బాబు అధ్యక్షతన కాపు కుల సంఘాల పెద్దలతో ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేడీ తరపున లోకసభ, శాసనసభ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి కుల సంఘం ప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కుల సంఘ పెద్దలు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

కురుపాం రూరల్: మండలంలోని జి.శివడ పంచాయతీ మధురవలస గ్రామానికి చెందిన మండగి కావ్య(16) ఏప్రిల్ 25వ తేదీ నుంచి కనిపించకపోవడతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు నీలకంఠపురం ఎస్ఐ ఎ.నీలకంఠేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఆమె ఆచూకీ తెలసినవారు నీలకంఠపురం పోలీస్‌స్టేషన్ ఫోన్ నెంబరు 6281897578కు తెలియజేయాలని ఆయన కోరారు.

నేడు మండల సమావేశం

భామిని: భామిని మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తామని ఎంపీడీవో కె.కిషోర్‌కుమార్ తెలిపారు. ఎంపీపీ తోట శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ, జడ్పీటీసీలు, అన్ని శాఖల అధికారులు సమాచారంతో హాజరు కావాలని ఆయన సూచించారు.

ఆదర్శ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

భామిని: భామిని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి మెరిట్ ఫలితాలు మంగళవారం వెల్లడించినట్టు ప్రిన్సిపాల్ ఆర్.శివకుమార్ తెలిపారు. ఏప్రిల్ 21న నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశ పరీక్షలకు హాజరైన 216 మంది విద్యార్థుల మార్కులను విడుదల చేసి, పాఠశాల ఎదుట ప్రదర్శించామని చెప్పారు. వీరిలో మెరిట్ విద్యార్థులను చేర్చుకుంటామని తెలిపారు.

టాప్‌గ్రేడ్ మృదంగ విద్వాంసునిగా రవి

విజయనగరం రూరల్: విజయనగరానికి చెందిన మృదంగ విద్వాంసుడు డాక్టర్ మండపాక రవిని ఆకాశవాణి విశాఖపట్టణం కేంద్రం ఉన్నత శ్రేణి(టాప్ గ్రేడ్) విద్వాంసునిగా గుర్తించింది. ఆకాశవాణి కేంద్రం సంచాలకుడు పీవీ రాంగోపాల్ మంగళవారం విశాఖపట్టణంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధృవీకరణ పత్రంతో పాటు జ్ఞాపికను అందజేశారు. మండపాక రవి ప్రస్తుతం నగరంలోని రోటరీక్లబ్ దశగి పేర్రాజు సంగీత అకాడమీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

మొక్కుబడిగా మండల సమావేశం


మాట్లాడుతున్న ఎంపీడీవో

మెంటాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొ క్కుబడిగా ముగిసింది. ఈ సమావేశంలో ఎంపీడీవో లక్ష్మీబాయి మాట్లాడుతూ ఏప్రిల్ నెల పింఛన్లను కలెక్టర్ సూచనల మేరకు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. వైఎస్సార్ చేయూత నిధులు త్వరలో లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతాయని ఏపీవో సత్యనారాయణ చెప్పారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవు తున్న వేళ చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ఎంపీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా పలు శాఖలపై స్వల్పకాలిక చర్చ జరిగింది.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

బొండపల్లి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు గ్రామస్థులంతా సహ కరించాలని ఎస్ఐ కె.లక్ష్మణరావు అన్నారు. గొల్లుపాలెం గ్రామంలో మంగళవారం సా యంత్రం ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసు కోవడంతో పాటు బైండోవర్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. అనవసర విష యాల్లో జోక్యం చేసుకొని కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలు

నెల్లిమర్ల: నెల్లిమర్లలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మూడో తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న పరిమిత సీట్ల భర్తీకి ఆసక్తిగల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ పాఠశాల హెచ్‌ఎం కర్రి సూర్యనారాయణ చెప్పారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆసక్తిగల విద్యార్థులు 7989168622 నెంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు. ఎస్సీ, బీసీ, ఓబీసీ కులాలకు చెందిన వారికి ఖాళీల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. చేరిన విద్యార్థులకు హాస్టల్ వసతి ఉంటుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆయన చెప్పారు.

ఉపాధి శిక్షణతో మెరుగైన అవకాశాలు

విజయనగరం దాసన్నపేట: ఉపాధి శిక్షణ తరగతులతో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చునని ఖాదీ విలేజీ ఇండస్ట్రీస్ కమిషన్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. నగర శివార్లలోని ఆర్‌కే టౌన్‌షిప్‌లో జీఎంఆర్ వరలక్ష్మి ఉపాధి శిక్షణ కేంద్రంలో గత మూడు నెలలుగా ఖాదీ, విలేజీ ఇండస్ట్రీస్ కమిషన్ సహకారంతో మోటారు వైండింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుబ్రహ్మణ్యం హాజరై మాట్లాడారు. శిక్షణ పూర్తిచే సుకున్న విద్యార్థులు వారి, వారి నైపుణ్యంతో ఉపాధి పొందవచ్చునన్నారు. సంస్థ అసోసియేట్ మేనేజర్ నాగరాజు, సెంటర్ ఇన్‌చార్జి కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

విజయనగరం క్రైం: జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరిం చాలని వన్‌టౌన్ సీఐ వెంకటరావు సూచించారు. మంగళవారం వన్‌టౌన్ పరిధిలోని డక్కినివీధి, ఎంజీ రోడ్డు, కామాక్షినగర్ ప్రాంతాలను కేంద్ర బృందాలతో పరిశీలించారు.

ఖైదీలకు అవగాహన

బొబ్బిలి: స్థానిక సబ్‌జైలులో మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ అవగాహన కల్పించారు. రిమాండ్ ఖైదీలతో ఆమె ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో చేసిన తప్పిదాలకు జైలు పాలయ్యారని, మానసికంగా పరివర్తన సాధించి సమాజంలో మంచి పౌరులుగా మెలిగేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రభుత్వ పరంగా న్యాయ సహాయం అందజేస్తామని తెలిపారు.